



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 20 ఆగష్టు 2025

## మురుగునీరు చెరువుగా
# మారిన కాలనీ!

◆ జెసి ఆదేశాలు బేఖాతరు.. ప్రజలు ఇబ్బందులు!



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎక్కడ చూసినా మురుగునీరు నిల్వ అవుతోంది. "మురుగునీరు నిల్వ ఉండనీయొద్దు" అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు స్పష్టంగా ఆదేశాలు జారీ



మిగతా 2 లో..


## ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలి

3లో..

## కొత్త ప్రభాకర్ – పులికేక కాదు, పిల్లికేక

# బీఆర్ఎస్ లో సైలెంట్ వార్

◆ స్థానిక సంస్థల ఎన్నికలపై అంతర్గత పోటీ జోరందుకుంది
◆ జెడ్పిటిసి ఎంపీపీ ఎంపీటీసీ టికెట్లపై అరడజనుకుపైగా నేతల ఆశలు
◆ రిజర్వేషన్ ఏదో వస్తుందోనన్న ఊహాగానాలతో నేతల ఆతృత
◆ ఇతర పార్టీల నుండి కొత్తగా వచ్చిన వారికి కూడా టికెట్ ఆశలు




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ బీఆర్ఎస్ లోపల సైలెంట్ వార్ మొదలైంది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ పదవులపై నేతల మధ్య పోటీ కసరత్తు గట్టిగానే కొనసాగుతోంది. ఇప్పటికే జెడ్పిటిసి టికెట్ రేసులో అరడజనుకుపైగా నేతలు బరిలో ఉన్నారని సమాచారం. రిజర్వేషన్ ఏ వర్గానికి వస్తుందోనన్న లెక్కలతో నేతలు ఒక్కొక్కరుగా తమ సన్నిహితుల దగ్గర 'ఈసారి నాకు ఖచ్చితంగా టికెట్ వస్తుంది' అని చెబుతున్నారట. ఒక సీనియర్ నాయకుడు: "నేను ప్రజల్లో ఉన్నాను, నాకు అధిష్టానం

2 లో..

## సింగూర్ పరివాహక ప్రాంత ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

◆ ప్రజలు దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి
◆ సింగూర్ ప్రాజెక్టు నీటిమట్టం క్రమేపీ పెరుగుతుంది
◆ మెదక్ జిల్లా ఆరెంజ్ అలర్ట్ లో ఉంది
◆ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.**

గడిచిన 48 గంటల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయని అధికార యంత్రాంగం ప్రజల సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో వర్షానికి కూలిన ఇంటిని పరిశీలించి అనంతరం ఊర చెరువు అలుగును నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సంబంధిత తాసిల్దార్ క్రిష్ణ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దు ప్రభుత్వ యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని తెలిపారు. పురాతన ఇండ్లలో నివసించే వారిని ముందే గుర్తించడం జరిగిందని ఎవరికి ఎటువంటి

మిగతా 2 లో..

## జీవితంలో మధుర జ్ఞాపకాలు
# గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ

◆ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య




2 లో..

# జలదిగ్బంధంలో అమ్మవారి ఆలయం

◆ వరద పరిస్థితిని పరిశీలించిన ఎస్పీ

# జీవితంలో మధుర జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చేదే ఫోటోగ్రఫీ



**సంగారెడ్డి మేజర్ న్యూస్ :**
మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను ఎప్పటికీ భద్రపరిచేది ఫోటోగ్రఫీ మాత్రమేనని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సంగారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ... గతంతో పోల్చితే ఫోటోగ్రఫీలో అనేక మార్పులు వచ్చాయన్నారు. ఫోటోగ్రఫీ కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ ప్రతిబింబం, జీవితకాల జ్ఞాపకాల అద్దం ఫోటోగ్రఫీ అన్నారు. ఒక ఫోటో అనేది కేవలం చిత్రం మాత్రమే కాదు, అది సమాజంలోని అనేక కోణాలను మన ముందుంచుతుందని అన్నారు . ఒకే ఫ్రేమ్‌లో భావాలను వ్యక్తపరచగల శక్తి ఫోటోగ్రఫీ కే ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలకు ఫోటో ఒక సజీవ సాక్ష్యం. కొత్త టెక్నాలజీ సహకారంతో ఈ కళ మరింత విస్తరించింది. ప్రతి చిత్రంలో ఒక ఫ్యాషన్, ఒక సృజనాత్మకత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లు నిర్వహించి, వారికి ఫోటోగ్రఫీలో మెలకువలు నేర్పి శాస్త్రీయ దృక్పథం పెంపొందించే ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ జర్నలిజం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరుగుతోంది. ఒక ఫోటో మనసులను కదిలించే శక్తిని కలిగి ఉంటుంది. విపత్తుల సమయంలో బాధితుల పరిస్థితిని ప్రతిబింబించే చిత్రాలు ప్రజలలో స్పందన కలిగించి సహాయం అందించేందుకు ప్రేరేపిస్తాయి. ఫోటోగ్రఫీ కేవలం కళ మాత్రమే కాదు, అది సమాజానికి అద్దం. ప్రతి జ్ఞాపకాన్ని శాశ్వతం చేసే శక్తి ఫోటోకే ఉంది అని పేర్కొన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద సమయంలో కార్మికులకు సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యక్షంగా ఒక కార్మికురాలిగా పనిచేసి వారికి అండగా నిలిచారని టి.జి.ఐ.ఐ.సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి గుర్తుచేశారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ ... ఫోటోగ్రఫీ అనేది ఒక విలువైన సామాజిక సాధనం. ఇది సమాజాన్ని కదిలించే శక్తిని కలిగి ఉంది. ప్రతీ సంఘటనను చరిత్రలో నిలబెట్టే మహత్తరమైన పాత్ర పోషిస్తుందని, కొత్త టెక్నాలజీ, ఫ్యాషన్ మిళితంగా ఒక ఫోటో జీవితంలో ఎన్నో జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసే శక్తిని కలిగి ఉందని అన్నారు. అంతకుముందు జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను వీరు సందర్శించి, అక్కడ ప్రదర్శించిన చిత్రాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, టి జి ఓ జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, టి యు డబ్లు జె రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైజల్, టి యు డబ్లు జె జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షులు ఆరీఫ్, జనరల్ సెక్రిటర్ సత్యం ,వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక ఛాయాచిత్రం వేయి పదాలకు అర్థం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**
ఒక ఛాయాచిత్రం వేయి పదాలకు అర్థం చెబుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.జిల్లాలో ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలుమంగళవారం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఫోటోగ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రదీప్ నుకలెక్టర్ శాలువాతో సన్మానించి మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫోటోగ్రాఫర్ లందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల కార్యక్రమాలను సృజనాత్మకతను పదును పెట్టి ఫోటోలు తీయడంలో దిట్ట ప్రదీప్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

## తూప్రాన్ పెద్ద చెరువు అలుగును పొంగిపొర్లంతో పరిశీలిస్తున్న ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి

తూప్రాన్ పట్టణంలో పెద్ద చెరువు వద్ద వరద ప్రవహించడంతో పరిశీలించిన కురుస్తున్న భారీ వర్షాలకు వివిధ కాలనీలలో నీరు చేరడంతో అట్టి కాలనీల యందు వర్షపు నీరు తొలగించారు, మరియు భారీ వర్షాల కారణంగా ఉప్పొంగిపొంగుతున్న తూప్రాన్ పెద్ద చెరువు అలుగును పరిశీలించారు,మున్సిపల్ సిబ్బంది అక్కడ చెత్తాచెదారం పేరుకుపోయిన వాటిని మున్సిపల్ సిబ్బందితో తొలగించారు, మరియు గాయత్రి నగర్ యందు కాలనీలలో పర్యటించి ప్రజలకు వర్షాల కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ ఆర్ ఐ ప్రేమ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఏయి మధుసూదన్, సర్వేయర్ నర్సింగ్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నే భాస్కర్, రెవెన్యూ ఆర్ ఐ ప్రేమ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజి, మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## మురుగునీరు చెరువుగా మారిన కాలనీ!

(మొదటి పేజీ తరువాయి..)

చేసినా ఆ ఆదేశాలు భాస్మాసురం అయ్యాయి.కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ సంగారెడ్డి మున్సిపాలిటీలోని 33వ వార్డు రెవెన్యూ కాలనీ మాత్రం చెరువును తలపిస్తోంది. ఈ గల తో దోమలతో ప్రజలు సతమతమవుతున్నారు. కాలనీ మధ్యలో నివాసితులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా.. స్పందన లేదు. ఫలితంగా వర్షపు నీరు మురుగు నీటిలో జీవన మృతులు గడపాల్సి వస్తోందంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సింగూర్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

వారికి పునరావాసం కల్పించడం జరిగిందనీ అన్నారు. ఊరి చెరువును పరిశీలిస్తూ అధికారులకు పలు సూచన చేశారు.సింగూర్ నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, సింగూర్ నీటి మట్టం పెరుగుతుందని సింగూరు ప్రాజెక్టు నుండి 43 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అర్ఐ శ్రీహరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో అమ్మవారి ఆలయం

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం ఆరో రోజు సైతం మంజీరా దిగ్బంధంలోనే ఉంది. ఘనపూర్ ఆనకట్ట ఎప్పటిలాగే పొంగిపొర్లుతుంది. గత ఐదురోజులుగా అమ్మవారి ఆలయం చుట్టూ పెద్ద ఎత్తున నీరు ప్రవహిస్తుంది. దీంతో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం నాటికన్నా కొద్ది మేర నీటిమట్టం తగ్గింది. మంగళవారం సాయంత్రం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఏడుపాయలలో తమ సిబ్బందితో పరిస్థితి సమీక్షించారు. ఇకనుండి వర్షాలు తగ్గుముఖం పడితే త్వరలోనే అమ్మవారి ఆలయాన్ని పున ప్రారంభించే అవకాశం ఉన్నట్లు ఆలయ సిబ్బంది వెల్లడించారు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పోద్దస్తమానం అక్కడే ఉండి ఎలాంటి ప్రమాదం జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

## నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల్ నల్లవాగు ప్రాజెక్ట్ ను గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నల్లవాగు ప్రాజెక్ట్ లోకి ఎంత మొత్తంలో నీరు నిల్వ అయ్యిందని అలాగే రైతులకు మెయిన్ కెనాల్ ద్వారా పంట పొలాలకు నీటిని అధికారులతో కలిసి మంగళవారం నీటిని విడుదల చేసి ప్రాజెక్ట్ ను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ సీడీసీ మాజీ చైర్మన్ నర్సింహ రెడ్డి మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీను పాటిల్, మోహన్ రెడ్డీ, జిత్తు రెడ్డీ, జ్ఞానేశ్వర్ పాటిల్, జైరాజ్, పురుషోత్త , కృష్ణ, తదితరులు పాల్గొన్నారు



# కొత్త ప్రభాకర్ - పులికేక కాదు, పిల్లికేక.

## దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక సిఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ముఖ్యాంశాలు :బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా కోసం క్యూలో నిలబడిన అచ్చుమాయిపల్లి రైతు ఎల్లయ్య మృతి చెందగా, అప్పటి ఎంపీ కొత్త ప్రభాకర్ పరామర్శించలేదని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. అలాంటి వ్యక్తి ఈరోజు రైతుల కోసం ధర్నా చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కొత్త ప్రభాకర్ పులికేక కాదు- పిల్లికేక అని ఘాటు వ్యాఖ్య చేశారు. యూరియా కొరతపై ఆరోపణలు రష్యా ఉక్రెయిన్, ఇరాన్ యుద్ధాల వల్ల యూరియా కొరత ఏర్పడిందని, అయినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెబుతూ బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే యూరియాను పంపి తెలంగాణ రైతులపై అన్యాయం చేసిందని తెలిపారు. కేంద్రం ప్రభుత్వం నానో యూరియాను వాడమని చెప్పి కేంద్రం యూరియా కోటాను తగ్గించిన విషయం తెలిసీ కొత్త ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. ాలేశ్వరం ప్రాజెక్టుపై స్పందన: లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు మూడు సంవత్సరాల్లో కూలిపోవడం బిఆర్ఎస్ అవినీతి ఫలితం. ఇంటికి పోక్క పడ్డిందని ఇల్లును కూల్చుకుంటామా? అని కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అటువంటి వ్యక్తిని దుబ్బాక ప్రజలు మోయాలని తెలిపారు. పైన వర్షాలు పడి కూడ వెళ్లి వాగులో నీళ్లు పారితే అది కాలేశ్వరం ఘనత అని చెప్పడం బిఆర్ఎస్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంత దిగజారి రాజకీయాలు చేస్తుందో దుబ్బాక నియోజకవర్గం ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ కృషి గుర్తు: దుబ్బాక వాగు చెక్‌డ్యామ్‌లు ముత్యం రెడ్డి కృషి. రామగుండం ఎరువుల కర్మాగారానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 10 వేల కోట్ల రుణమాఫీ చేసి ఉత్పత్తిని పునరుద్ధరించారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి 20 నెలల్లో 45 సార్లు ఢిల్లీ వెళ్లి రాష్ట్ర సమస్యలు, రైతుల యూరియా కోసం కోరారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ రైతులకు ?2 లక్షల రుణమాఫీ చేసింది. సంవత్సరానికి ?12,000 రైతు భరోసా ఇస్తుంది. ప్రతి క్వింటాల్‌కు ?500 బోనస్ ఇస్తుందన్నారు. పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ చేసిందనీటిపారు. రైతుల యూరియా కోసం కేంద్రంతో పోరాడి సాధించేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించాలి

## -ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలి

## -పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

ల ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు, మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని తెలిపారు. ఇసుక, ప్రభుత్వం జూదం, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాల అడ్రస్ తెలుసుకొని సరైన పత్రాలు తెచ్చిన యజమానులకు త్వరగా అప్పగించాలని ఎస్ఐలకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రూరల్ ఎస్సై రాజేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో మంగళవారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ జాకస్ మండే డాగూరే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొరిగింజ బాలేష, గౌరవ సలహాదారులు బూర్గు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు దాసు మహేందర్, కోశాధికారి జగ్గని దయాకర్, సభ్యులు పాకాల కిరణ్ కుమార్, బంటు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ..




**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సెప్టెంబర్ 1న ఇందిరాపార్క్ హైదరాబాద్ లో నిర్వహించే పీఆర్టీయూటీఎస్ ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోమెదక్ జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు శ్రీ సబ్బని శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు దేవేందర్,వెంకటేష్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రమేష్ బాబు,మండల అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస చారి, ఇన్చార్జిపాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రమేష్,దేవేందర్, వెంకటస్వామి,శ్రీశైలం, వందన, శ్రీనివాస్,రాజేందర్, పాల్గొన్నారు.

## ఎస్టియు సభ్యత నమోదు కార్యక్రమం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట, మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం ఎస్టియు (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్, నిజాంపేట అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, సంపత్,లు సంఘ బాధ్యులు పరమేశ్వర్ ,మహేష్, నగేష్, స్వామి,జహీర్ లు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న చల్మెడ వాగు

## వాగును సందర్శించిన ఎంపీడీవో రాజిరెడ్డి, ఎస్ ఐ రాజేష్..



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల వ్యాప్తంగా నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలోని సోమయ్య,సాయ చెరువు,హైదర్ చెరువు, కొత్తచెరువు,లు అలుగు పారుతున్నాయి.నిజాంపేట మల్కచెరువు,గడిమ్ చెరువు, లు నిండుకుండలా మారాయి. సోమయ్య,సాయ చెరువులు అలుగు పారడంతో చల్మెడ వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగును స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి ఎస్ఐ రాజేష్,లు సందర్శించి భారీ గేట్ల ఏర్పాటుచేసి నిజాంపేట,చల్మెడ గ్రామాలకు రాకపోకలకు నిలిపివేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా రాత్రి కురిసిన భారీ వర్షాలకు పలు గ్రామాలలో చెరువు కుంటలు నిండి అలుగు పారుతున్నాయని మండల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలా వ్యవస్థలో ఇండ్లలో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కార్యదర్శులు సూచించామన్నారు. అత్యవసర సమయంలోనే ఇండ్లలో నుండి బయటకు వెళ్లాలని ఏదైనా సమాచారం కావాలంటే 100 కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోఇన్చార్జ్ ఎంపీవో వెంకట నరసింహారెడ్డి,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, బన్నీ,రంజిత్ గౌడ్,రాజిరెడ్డి,బాగులు గౌడ్,ఉన్నారు.

## ఉచిత నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు హెటిరో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు, ఏకరూప దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెట్లపోతారం, గడ్డపోతారం, అల్లినగర్, కిష్టయ్యపల్లి, దాచారం, నల్తూర్, మాదారం, పుట్టగూడా, లక్ష్మీపతిగూడెం,వావిలాల, గాగిల్లాపూర్,శంబిపూర్ తదితర గ్రామాల పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు హెటిరో ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలు విద్యారంగం అభివృద్ధికి తోడ్పడుతున్న హెటిరో ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెటిరో ఫౌండేషన్ ప్రతినిధి రామారావు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు షాకీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు సుభాస్కర్, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ.. రెండు రోజులపాటు భారీ వర్షాలు కురువనున్నాయని ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలమైన ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే 83338 88543 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## వర్షం మాటున విష వ్యర్ధా జలాలు విడుదల

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్, పరిధిలోని పారిశ్రామిక వాడలో వర్షం మాటున పలు పరిశ్రమలు పెద్ద ఎత్తున రసాయన వ్యర్థ జలాలను ఫ్యాక్టరీ అవుట్లెట్ ల నుంచి బహిరంగ ప్రదేశాల్లోకి , పక్కన ఉన్న చెరువులోకి విడుదల చేశారు. పరిశ్రమల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున విడుదలైన విష వ్యర్ధాలతో సామాన్య ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పలు పరిశ్రమలు యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో, ప్రధాన కాలువలలోకి రసాయన వ్యర్ధా జలాలను విడుదల చేయడంపై స్థానికులు పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు తక్షణమే బాధ్యులైన పరిశ్రమపై తగు విధంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని గడ్డపోతారం, మున్సిపల్ పారిశ్రామిక వాడ ప్రజలు కోరుతున్నారు.

## గణేష్ మండపం ఏర్పాటుకు ముందస్తు సమాచారం తప్పనిసరి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గణేష్ విగ్రహాలు పెట్టె ప్రతి ఒక నిర్వాహకులకు ఎస్సై కార్యాలయంలో రాయికోడ్ ఎస్ఐ చైతన్య కిరణ్ ఒక ప్రకటనలో తెలిపిన ప్రకారం వివిధ గ్రామాలకు చెందిన చిన్ని పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక గణేష్ మండప నిర్వాహకులకు పోలీస్ స్టేషన్లో policeportal.tspolice .gov.in లింక్ పై మీ యొక్క గణేష్ మండపం వివరాలు అన్ని దిగువనా తెలిపిన లింక్ లో నమోదు చేసుకొని ఒక సెట్ జిరాక్స్ పోలీస్ స్టేషన్ లో ఇవ్వగలరు మీరు సరైన సమాచారం ఇచ్చినచో ఇంటి మండపలకు పోలీస్ వారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సారైనా భద్రత ఏర్పాట్లు చేయడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి సమాచారం ఇచ్చి సహకరించగలరు అని ఎస్సై పేర్కొన్నారు.

## అధికారులతో సమీక్ష సమావేశం




**రేగోడు మేజర్ న్యూస్:**

కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వైద్య ఆరోగ్య సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం మంగళవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారావమ్మ,పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ లతో కలిసి ఇరిగేషన్ ఏఈ రఘుపతి,పిఆర్ ఏఈ విజయ్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలకు పాడైపోయిన చెరువులు, కుంటలు, రహదారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకొని నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఇండ్లు కూలిపోయిన ప్రజలకోసం ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చౌదర్ పల్లి వాగు పై వంతెన నిర్మించడానికి మంత్రికి ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని తెలిపారు. మండలంలోని వెంకటాపురం రహదారి కల్వర్టు వర్షానికి కూలిపోవడంతో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కల్వర్టును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పిర్యా నాయక్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువుకి ప్రత్యేక పూజలు:

**మెదక్ మేజర్ న్యూస్**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కౌడిపల్లిమండలం కేంద్రంలో గల పెద్ద చెరువు నిండు కుండలా మారి అలుగు పారిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మరియు గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి బుదవారం చెరువును సందర్శించి గంగమ్మ తల్లికి పూజలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరు కున్నారు. ఈ సందర్శనలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వేంకటేశ్వర రెడ్డి, నాయకులు చిన్న చిన్నం రెడ్డి, ఇట్టబోయిన్ పెద్ద కిషన్, ఉడుత రాజు, కౌడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లకు జూలై నెల పారితోషికాలు వెంటనే చెల్లించాలి..

**ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు, అమలు చేయాలి..**

**ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎం,జిఎన్ఎం ఉద్యోగాలు ఇవ్వాలి..**

**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్.రామాక్కపేట పి హెచ్ సి ల ముందు సి ఐ టి యు ఆద్వర్యంలో ఆషా వర్కర్లు ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాకపోవడంతో ఆశా వర్కర్లము అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆషా వర్కర్లకు రూ50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తామనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్,సెలవులు ఇస్తామని,టార్గెట్స్ రద్దు చేస్తామని,ప్రమోషన్స్ కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలనీ,,డిశెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సీ తదితర టార్గెట్లను వెంటనే రద్దు చేయాలనీ, గత 3 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు.ఆశాలకు పారితోషికం లేని పనులు చేయించకూడదనీ తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేనియెడల రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చదివించారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా శ్యామల ఆశ వర్కర్స్ భాగ్యలక్ష్మి,సంతోష, శారద,పద్మ,విజయ,అనిత, భారతమ్మ,,లత,శోభ, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆటావో తెలంగాణ బచావో..

**యూరియా సమస్య పై అక్బర్ పేట- భూంపల్లి చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో..**

**వర్షం లోనూ ఆందోళన...**

**యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం పై ధ్వజమెత్తిన..**

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....**



**దుబ్బాక మేజర్ న్యూస్:**

రైతులను అరి గోస పెడుతున్న యూరియా బస్తానే కాంగ్రెస్ ప్రభుత్వం కు ఉరితాడుగా మారుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. యూరియా సరఫరా లో ప్రభుత్వ నిర్లక్ష్యం కు నిరసనగా సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లోని అక్బర్ పేట- భూంపల్లి చౌరస్తాలో దుబ్బాక ఎమ్మెల్యే,జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత న రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా అయి తెలంగాణ కు చేసిందేమి లేదని, ఢిల్లీకి డబ్బుల సంచులు మాత్రం పంపిస్తున్న దన్నారు.తెలంగాణ నుండి ఢిల్లీకి డబ్బు సంచులు పంపు తున్న వారికి ఢిల్లీ నుండి యూరియా సంచులు తెచ్చే సోయి లేదని ఆయన ఏద్దేవా చేశారు.కాలం ఏనుకా ముందు అయిందని నేడు నీళ్ళొస్తున్నాయని, యూరియా లేక రైతులు కన్నీళ్ల పర్యంత మవుతున్నారని, మీకు ఓట్లేసి రైతులు దుఃఖ పడటానికేనా అని అయన ప్రశ్నించారు. ఎక్కడ చూసినా లారీ యూరియా వొస్తే 2 వేల మంది లైన్ కడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయంలో పదేళ్ల లో రాని యూరియా కొరత నేడు ఎందుకు వస్తుందని, కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల చేతగాని తనం తోనే కదా అని ప్రశ్నించారు. మిమ్మల్ని ఎమన్నా మణులు, మాణిక్యాలు డబ్బులు అడిగామా, యూరియా బస్తాలు ఇవ్వాలంటే ఇవ్వడం లేదన్నారు.కేసీఆర్ హాయంలో తాము ఎంపీగా ఉన్నప్పుడు ఎరువుల కోసం ముందస్తుగా ప్రణాళిక చేసేవారని రాష్ట్రానికి అయ్యే సాగు, అవసరమైన ఎరువుల గురుంచి మమ్మల్ని ముందే పురిమాయించే వారన్నారు. వచ్చేలా పోరాటం చేయమని తెలిపేవారున్నారు. తెలంగాణ లో రైతులు యూరియా కోసం పోరాటం చేస్తుంటే రాష్ట్రంలోని బిజెపి కాంగ్రెస్ చెందిన ఎనిమిది 16 మంది ఎంపీలు ఎం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో ఏం జరుగుతుంది, ఎంత నీళ్ళు వచ్చాయి ఎంత సాగు చేస్తున్నారు ఎంత ఎరువులు విత్తనాలు కావాలి అనే సమీక్ష లేదని ముఖ్యమంత్రి నుంచి మొదలు కొంటే మంత్రుల వరకు ఎవరు పట్టించుకోవడంలేదన్నారు.వ్యవసాయ మంత్రి ఖమ్మంలో ఉంటాడని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిలాబాద్ లో ఉంటారని, వారికి మన గోసలు వారికి వినపడతాయా అని ఆయన ప్రశ్నించారు.జిల్లా సమస్యలపై వారు ఎప్పుడైనా ఒక సమీక్ష చేశారా, ఒక సమస్య పరిష్కరించారా అని ఆయన ప్రశ్నించారు. మన హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడ చూసినా ఆయనే కనబడేవారని, జిల్లాలోని అన్ని వ్యవస్థలు ఉరుకులు పరుగులతో పరిగెత్తేటివన్నారు. తెలంగాణ సిద్దిపేట జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయని వందల కిలోమీటర్ల కాల్వలు ఉన్నాయని మరి ప్రాజెక్టులలో నీళ్లు ఎన్నున్నాయి, పెద్ద, చిన్న కాలువల పరిస్థితి ఏంది ? సాగు చేసుకున్నారా వీటి గురించి నీటిపారుల శాఖ మంత్రి ఇంతవరకు సమీక్ష నిర్వహించలేదని ఆయనకు రైతులకు ఎంత ప్రేమ ఉందో అర్థమైతుందన్నారు.ఈ ప్రాజెక్టు నుంచి ఉమ్మడి మెదక్ జిల్లాకు, సిరిసిల్ల, నల్గొండ, నిజాంబాద్ జిల్లాలకు సాగునీళ్లు అందుతాయన్నారు. మా దుబ్బాక నియోజకవర్గంలో ఫ్యాక్టరీ లు లేవని,ఎవుసం మీదనే ఆధారపడడం జరుగుతుందని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.రైతులు యూరియా కోసం వానల్లో ఎండల్లో కష్టపడుతుంటే ధర్నాలు చేస్తుంటే పరిష్కరించాల్సిన కాంగ్రెస్ నాయకులు రెయిన్ డాన్స్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎక్కడన్నా మన ఇల్లు గాని కారు గాని ఖరాబ్ అయితే మరమ్మత్తు చేసుకుంటాం కదా, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక పిల్లర్ కుంగిపోతే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కృంగిపోయిందని కూలిపోయింది అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మేడిగడ్డ వద్ద గల పిల్లర్లు మాత్రమే కావని, ఎన్నో ప్రాజెక్టులు ఎన్నో పంపులు, బ్యారేజ్ లు, పంపు హౌస్ లో సబ్ స్టేషన్లు ఉంటాయని తెలుసుకోవాలన్నారు.రాజకీయాలు పక్కన పెట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ బంధంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించడానికి తెలంగాణ ఉద్యమం తరహా మరొక ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. కెసిఆర్ ఆయంలో రైతులు రోడ్డు మీదికి వచ్చిన దాఖలు లేవని నేడు రేవంత్ సర్కార్ పుణ్యమా రైతులు రోడ్డు మీద ధర్నాలు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఈసందర్భంగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం లకు వ్యతిరేకం గా నినాదాలు చేశారు.వర్షం పడుతున్నా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులు, బి ఆర్ ఎస్ శ్రేణులతో కలిసి గంట పాటు ఆందోళన కొనసాగించారు. పోలీసులు రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే ను, రైతులు, బి ఆర్ ఎస్ శ్రేణులను బలవంతంగా విరామంప జేశారు.

# సీపీఎస్ రద్దుకై పిఆర్టియు పోరాటం

**జిన్నారం మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయుల సమస్యల కోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న చలో హైదరాబాద్ మహా ధర్నా కోసం రూపొందించిన గోడపత్రికను మండల విద్యాధికారి కుమారస్వామి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మృదుల, సంధ్యారాణి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల పిఆర్టియు అధ్యక్షుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా హైదరాబాద్‌లో జరిగే మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని, సీపీఎస్ రద్దు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ పవన్ రాజు, వైస్ ప్రెసిడెంట్లు త్రిశూల్నాథ్, నరేంద్రబాబు, దావునూరి చంద్రశేఖర్, బాల నర్సింహరెడ్డి, వెంకట్‌రెడ్డి, షాకీర్ హుస్సేన్, సెక్రటరీ రవికుమార్, మహిళా సెక్రటరీ పుష్పలత, రవీందర్‌రెడ్డి, అంజయ్య, నాగరాములు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన ఆలేటి (సూర్ణ) బూదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మంగళవారం తమ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ గూళ్ళ ఆనందం, బి ఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు పోతుగంటి రవీందర్, టిఆర్ఎస్ మండల నాయకులు రాగుల బాల్ నర్సయ్య,తదితరులు

# మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**




సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమం గోడపత్రికను సోమవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు నాయకులు, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడుయాదవులు మాట్లాడుతూ సిపిఎస్ వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరుగుతునందునరాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు,సిపిఎస్ ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలిపారు.ఈయొక్క కార్యక్రమంలో పిఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సింలు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఖైరత్ అలీ, మండల కార్యదర్శి పాండురంగారెడ్డి మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ లో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిఐ నయీముద్దీన్, ఎస్ఐ హనుమంతులు ముఖ్య అతిథులుగా హాజరై ఫోటోగ్రాఫర్లతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. పదిలమైన గుర్తులను ఎప్పటికీ మర్చిపోకుండా గుర్తు చేసేవే ఫోటోలని కొనియాడారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డ్యాగ్యూరే ఫోటోగ్రఫీ దినోత్సవానికి మూల కారకుడని కొనియాడారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ సభ్యులకు ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు బాలా గౌడ్, బిక్షపతి గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం




**చేగుంట: మేజర్ న్యూస్::**

విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ నే తమ సంకల్పం గా భావించి భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ పాఠశాలలలో ఏర్పాటు చేస్తున్న ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ల కార్యక్రమం అభినందనీయం అంటూ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ ప్రశంసించారు. చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భాగ్యనగర్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయగా, డీఈవో రాధాకృష్ణ,అసోసియేషన్ అధ్యక్షులు ఆకారపు వంశీకృష్ణ,కార్యదర్శి సాయినాథ్, కోశాధికారి పద్మా వినీత్ కుమార్, మాజీ అధ్యక్షులు చందా నాగరాజు,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి లతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.ఇ.ఓ రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో ఉన్న వైశ్యా యూత్ అసోసియేషన్ గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి అనేక విధాల సేవా కార్యక్రమాలను చేపట్టడం కొనియాడ దిగిందన్నారు. తమ సంపాదనలోని కొంత భాగాన్ని విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం విశేషం అన్నారు.ప్రభుత్వం ఎంత చేసినా లోటు అనేది ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి విద్యార్థులకు అందిస్తున్న అసోసియేషన్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వంశీకృష్ణ, మాజీ అధ్యక్షులు చంద నాగరాజు లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పాఠశాలలలో శుద్ధ తాగునీరు అందక పోవడం, విద్యార్థినిలకు టాయిలెట్ల కొరత వంటి పాఠశాలల సమస్యలు గుర్తించి తమ అసోసియేషన్ ద్వారా ఆ లోటును తీర్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. 2011 సంవత్సరం నుండే సుజలాం పేరుతో పాఠశాలల విద్యార్థులకు శుద్ధ తాగునీటిని అందించాలని ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లను పాఠశాలలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేగుంట పాఠశాలలోని ఇబ్బందిని అయిత పరంజ్యోతి అసోసియేషన్ దృష్టికితేగా తాగునీటి శుద్ధ యంత్రంను ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కొన్ని పాఠశాలలను దత్తత తీసుకొని అనేక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాలలో ఉన్న కొన్ని సమస్యలను తీర్చడం వల్ల విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తారన్న నమ్మకంతోనే తాము సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలపై కచ్చితంగా స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట వైశ్య సంఘం అధ్యక్షులు తుడుపు నూరి నాగరాజు, సభ్యులు మంచి కట్ల వెంకటరమణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# నిండుకుండలా చెరువులు కుంటలు



మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామాల్లో తోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు లేట్ అయినప్పటికీ గత ఎన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి కుంటలు వాగులు చెరువులు నిండుకుండలా మారి పొంగి పొర్లుతున్నాయి అలుగును పొంగి పొర్లుతున్నాయి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెరువుల వద్దకు వెళ్లి పారుతున్న అలుగులను చూసి ఆనందాలు వ్యక్తం చేస్తున్నారు కుంటలు చెరువులలోనీ చేపలు పట్టడానికి వెళు న్నటువంటి వైనం వర్షానికి అక్కడక్కడ రోడ్లు వంతెనలు తెగిపోయి ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు వర్షాలు రావడానికి లేట్ అయినప్పటికీ అక్కడక్కడ రైతులు నాట్లు వేయడంలో విఫలమైనప్పటికీ ఇప్పుడు పడుతున్న వర్షాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు కొన్నిచోట్ల వేసిన వరి పంట మునిగిపోయి ఇబ్బందులకు గురవు తున్నారు భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు తెలియ జేస్తున్నారు ఘనపూర్ డ్యాం పొంగిపొర్రుతుంది ఘనపూర్ డ్యామ్ సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు కొల్చారం లోని కోతుల చెరువు అని పరిశీలించిన ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా సెక్రటరీ అంజయ్య ప్రజలు చింతల శేఖర్ మంగలి సిద్దు

# చెరువు-కుంటలను పరిశీలించిన జెసి నగేష్

**రేగోడు మేజర్ న్యూస్:**

కురుస్తున్న వర్షాల కారణంగా సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో ఉండి తమ సేవలను అందించాలని మెదక్ జెసి నగేష్ ఆదేశించారు.



మంగళవారం మండల కేంద్రమైన రేగోడు లోని ఊరకుంట, మండలంలోని జగిర్యాల- కొండాపురం చెరువులను పరిశీలించారు. జెసి మాట్లాడుతూ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కురుస్తున్న వర్షాలతో చెరువులు,కుంటలు నిండుకుండలా ఉండి పొంగిపొర్లుతున్నాయని రహదారులు జలమయం అయ్యాయని అత్యవసరం అయితే తప్ప ప్రజలు వర్షాల్లో బయటకు రావద్దని, పురాతన ఇండ్లు,మట్టి గోడలు ఉన్న ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్తే అధికారులు పునరావసం కేంద్రాలకు తరలించి తగు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వర్షాలకు ఇండ్లు కూలిపోయిన వారు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. చెరువు, కుంటలను పరిశీలించి తగు చర్యలు తీసుకొని వాటి పురోగతి నివేదిక పై అధికారులకు ఇవ్వాలని ఇరిగేషన్ ఏఈ రఘుపతికి మెదక్ జెసి ఆదేశించారు.రేగోడులో30 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తాహసిల్దార్ దత్త రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గిర్దవార్ ఫేరోజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేదమంత్రాల నడుమ నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవం...

## భక్తి శ్రద్ధల మధ్య నాగదేవతల విగ్రహానికి ఘనంగా పూజలు...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పట్టణ పరిధిలో,నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల, పండుగ నిర్వహించారు.చదువు మల్లేష్ ఆధ్వర్యంలో ,నాగదేవతల విగ్రహాల, ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.మంగళ వాద్యాలు, భక్తుల హర్షద్వానాలతో, విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు.ఈ సందర్భంగా చదువు మల్లేష్ మాట్లాడుతూ... నాగదేవతల కృపతో అమీన్పూర్ గ్రామానికి, శాంతి, ఐశ్వర్యాలు, కలగాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. భక్తి గానాలతో, నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ వేడుక, కన్నుల పండుగ నిర్వహించాము, అని ఆయన తెలిపారు. అమీన్ పూర్ పట్టణనికి చెందిన , స్థానిక ప్రజా, ప్రతినిధులు, గ్రామ పెద్దలు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనీ, నాగదేవతల ఆశీర్వాదం, పొంది, తీర్థప్రసాదాలు స్వీకరించారు.విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు, మహా ప్రసాదం పంపిణీ చేసాం, అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిపోతున్న ఇల్లు:



మెదక్ జిల్లా కొల్చారం మండల గ్రామంలో గత కొన్ని రోజులుగా పడుతున్న భారీ వర్షాల పట్ల కూలిపోతున్న ఇండ్లు భయానికి గురవుతున్న ప్రజలు కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో కూలిన ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించిన ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా గ్రామ సెక్రెటరీ మహేష్ కూలిన ఇండ్లను పరిశీలించారు వర్షాలు భారీగా కురుస్తున్న నేపథ్యంలో ఇంట్లో ఉన్న వ్యక్తులు వర్షానికి భయపడి ఎప్పుడు ఇల్లు కూలి పడుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు వర్షాల పట్ల కూలిన ఇంటి యజమానులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రజలు అధికారులు వేడుకుంటున్నారు

# ఆత్మహత్యకు పాల్పడిన మహిళను కాపాడిన చేర్యాల కానిస్టేబుల్

**చేర్యాల మేజర్ న్యూస్.....**

చేర్యాల మండల కేంద్రంలో ఉదయం 7:40 నిమిషాలకు చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న టి. స్వామి, కానిస్టేబుల్ చేర్యాల పెద్ద చెరువు కట్టపై వాకింగ్ చేస్తుండగా అదే సమయంలో ఒక మహిళ పాక రాణి, వయస్సు 24 సంవత్సరాలు, నివాసం చేర్యాల, ఆమె వారి యొక్క కుటుంబ సమస్యలతో ఇంటి నుండి బయటకు వచ్చి చెరువులో దూకి నీటిలో మునుగుతున్నది. గమనించిన కానిస్టేబుల్ స్వామి, వెంటనే చెరువులోకి దిగి ఆమెను రక్షించి చెరువు గట్టు మీదికి తీసుకొని వచ్చి మానవత్వాన్ని చాటారు.మహిళా ప్రాణాలు కాపాడిన స్వామి కానిస్టేబుల్ ను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడం గారు, హుస్నాబాద్ ఏసిపి సదానందం, చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నవీన్, చేర్యాల పట్టణ ప్రజలు అభినందించారు.

## వినాయక చవితి మండపాల

# నిర్వాహకులకు పలు సూచనలు




## ఎస్ఐ రంజిత్ రెడ్డి

రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా కౌడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసే ప్రతి మండప%శీ% నిర్వాహకులకు స్థానిక ఎస్ఐ రంజిత్ రెడ్డి పలు సూచనలు చేశారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో ఎర్పాటు చేసిన విలఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు అన్ని గ్రామాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అట్టి మండప నిర్వాహకులు ఈ సూచనలను కచ్చితంగా పాటించవలసి ఉంటుందనీ అన్నారు. మండపం ఏర్పాటుకు ముందు పోలీస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతి పత్రం పొందాలి. ఆన్‌లైన్ లింక్ ద్వారా అప్లై చేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు కాపీ సమర్పించాలి. మండపాలను రహదారులు, అంబులెన్స్ మార్గాలు, అగ్నిమాపక వాహనాల మార్గాలకు అడ్డంకులు కలగకుండా ఏర్పాటు చేయాలి.విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా అమర్చాలి. షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకొని ఫైర్ ఎక్స్టింగ్విషర్లు తప్పనిసరిగా ఉంచాలి. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు వాడరాదు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. లౌడ్‌స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. అధిక శబ్దం, డీజే మ్యూజిక్ వాడరాదు. ఊరేగింపుల కోసం ముందస్తు అనుమతి తీసుకుని, పోలీసుల సూచించిన మార్గంలోనే జరపాలి. ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాలంటీర్లను నియమించాలి. జాతి, మత, కుల భావోద్వేగాలను దెబ్బతీయగల నినాదాలు, పాటలు, ప్రసంగాలు చేయరాదు. సఖ్యత, సౌహార్ద్ర వాతావరణం కొనసాగించాలి. మండప పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. పండుగ అనంతరం చెత్తను సక్రమంగా తొలగించాలి. ప్రతి మండపంలో పగలు మరియు రాత్రి సమయాల్లో కనీసం ఇద్దరు వాలంటీర్లు విధులు నిర్వర్తించాలి. వారు భద్రత, ట్రాఫిక్, పరిశుభ్రత విషయాలను పర్యవేక్షించాలి. అవసరం ఉన్న మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు పనిచేసేలా చూడాలి. రికార్డింగ్ ఫుటేజ్‌ను భద్రపరచాలి. విగ్రహ నిమజ్జనం అధికారుల సూచించిన ప్రదేశాల్లోనే జరపాలి. నదులు, చెరువులు కలుషితం కాకుండా పర్యావరణ హిత చర్యలు తీసుకోవాలి. అప్లై చేసే విధానం గానీ లేదా మీ మండపం దగ్గర ఎలాంటి సందేహాలు ఉన్నా 8712657898 (కౌడిపల్లి పోలీస్ స్టేషన్ నెంబర్) కు కాల్ చేసి తెలుసుకోవాలని అన్నారు. 24/7 పోలీసులు సహాయం కోసం మరియు తక్షణ సహాయం అవసరమైనప్పుడు డయల్ 100 కి కాల్ చేయగలరనీ ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

పై సూచనలను కచ్చితంగా పాటించాలని ఇలా చేయడం ద్వారా వినాయక చవితి పండుగను ఆనందకరంగా, సురక్షితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవచ్చునని ఎస్ ఐ రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా కోరడం జరిగింది.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు



**చేగుంట: మేజర్ న్యూస్::**

రైతులు వర్షాకాలంలో వేసిన పంటలకు అవసరమైన యూరియా బస్తాలు తీసుకెళ్లేందుకు మంగళవారం చేగుంట లోని దుకాణం ముందు బారులు తీరారు. మండలంలోని రైతులు ముందుగానే తెలుసుకొని ఆ దుకాణం వద్దకు ఉదయం ఆరు గంటలకే చేరుకున్నారు.ఒక్కొక్కరు గా చేరుకొని, దుకాణం తెరిచే సమయానికి వందల సంఖ్యలో రైతులు వరుస కట్టారు. చేగుంట మండల వ్యవసాయాధికారి హరి ప్రసాద్, చేగుంట ఏ.ఈ.ఓ మాధవి రైతుల వద్దకు చేరుకొని ఒక్కొక్కరికి ఒక్కో బస్తా చొప్పున ఇచ్చేందుకు టోకెన్లు అందజేశారు. రైతులు భారీ సంఖ్యలో పోగవడంతో చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తన సిబ్బందితో దుకాణం వద్దకు చేరుకొని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. రైతులకు ఈ సమయానికి ఎంత యూరియా అవసరమో అంతా వారికి అందకపోవడంతో ఉదయం నుండి లైన్ లో నిలబడితే అవసరమైనన్ని బస్తాలు ఇవ్వకుండా కేవలం ఒక బస్తాతో సరి పెట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఎంత అయితే యూరియా రావాల్సి వుందో ఇప్పటివరకు కూడా రాకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. సరియైన సమయానికి యూరియా అందకపోతే తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు తెలిపారు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ ను ప్రశ్నించగా మండలంలోని రైతులకు 1600 నుండి 18 వందల బస్తాల యూరియా అవసరమవుతుందన్నారు.ఈరోజు మంగళవారం కేవలం 400 బస్తాలు రావడం వల్ల ఒక్కో రైతుకు ఒక్కో బస్తా ఇప్పించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సుమారు 900 బస్తాల యూరియా మండలానికి వచ్చిందని, వాటిని రైతులు తీసుకెళ్లారని ఆయన తెలిపారు. రైతులు యూరియాను అతి తక్కువ మోతాదులో వినియోగించడం మంచిదని ఆయన తెలిపారు. త్వరలోనే మండలానికి రావాల్సిన మిగతా యూరియా కూడా రావడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జి

**దుబ్బాక మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కూతురి చందు మృతి పట్ల దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.వారి భౌతిక కాయానికి కాంగ్రెస్ జెండా కప్పి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మిర్ దొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మద్దెల రాజేశం కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల కోసం చేసిన ధర్నాలో పాల్గొన్న దుబ్బాక ఏమ్మెల్యే కొత్త, ప్రభాకర్ రెడ్డి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో రైతులకి యూరియా అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన చేసిన కార్యక్రమంలో దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ సోలిపేట సతీష్ రెడ్డి వారితో పాటు రైతులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనునిత్యం ప్రవహించే కుడవెల్లి వాగుకు పూజలు చేసి మొక్కుకున్న దుబ్బాక శాసనసభ్యులు

**దుబ్బాక మేజర్ న్యూస్:**



దుబ్బాక నియోజక వర్గంలో కూడవెల్లి వాగు ఈ ప్రాంత నివాసులకు ఎంతో శ్రేష్టటమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు అన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూగతంలో రెండు, మూడేళ్లకోసారి ఈ వాగు పారేది కానీ కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ద్వారా సంవత్సరంలో 10 నుంచి 12 సార్లు కుడవెల్లి వాగు పారుతుంది. గతంలో వర్షాలు వచ్చినప్పుడే వాగు పోయేది. ఇప్పుడు మల్లన్నసాగర్ నిండినప్పుడుల్లా కుడవెల్లి వాగు పారుతుంది. ఎండాకాలం మే నెలలో కూడా కుడవెల్లి వాగు పారుతున్న అద్భుత దృశ్యాలను మనం చూసాం. ఇక్కడి నుంచి పోతున్న నీళ్లే అప్పర్ మానేరు, తర్వాత లోయర్ మానేరు, మిడ్ మానేరుకు వెళ్తాయి. అక్కడినుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా గోదావరి నదిలో కలుస్తుంది. జీవనదిలా అనునిత్యం 365 రోజులు చెక్ డ్యాంల ద్వారా నీళ్లు పోతున్నయంటే అది కాళేశ్వరం గొప్పతనం. కేసీఆర్ గారి గొప్పతనం. కొన్ని లక్షల ఎకరాల పంట ఈ వాగు ద్వారా సాగవుతోంది. కుడవెల్లి వాగు వచ్చిందంటే చెరువులు, కుంటలు నింపుకొని చెక్ డ్యాంల ద్వారా మోటార్లు పెట్టుకొని ఈ ప్రాంతంలోని మిడిదొడ్డి, తొగుట, భూంపల్లి, దుబ్బాక మండలాలే కాక కామారెడ్డిలోని బికునూరు, దోమకుంటకు సంబంధించిన గ్రామాలకు కూడా ఇక్కడి నుంచి నీళ్లు పారుతున్నాయన్నారు. గతంలో రాళ్లు రప్పలు తుమ్మచెట్లు ఉండేది ఇప్పుడు అనునిత్యంకూడా జీవనదిలా ప్రవహిస్తోందన్నారు. చుట్టూ కూడా బంగారం లాంటి పంటలు పండుతున్నాయని కుడవెల్లి వాగుతో అత్యధికంగా లాభపడేది దుబ్బాక నియోజకవర్గం. కొండపోచమ్మ, మల్లన్నసాగర్ గేట్లు వదిలిన నీళ్లు వచ్చి ఇందులో పడతాయని ఎండాకాలంలో యాసంగి పంటలకు కూడా నీళ్లు అందించి దాహార్తి తీర్చే జీవనదిలాంటిది కుడవెల్లి వాగు మారిందన్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని మేమందరం గంగమ్మతల్లికి పూజలు చేసుకొని మంగళవారం కుడవెల్లి వాగుకు మొక్కుకున్నామన్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకారణాలు గుర్తింపు శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని భవితా కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకారణాలు గుర్తింపు శిబిరంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోనే మన నారాయణఖేడ్ నియోజకవర్గంకి మోడల్ భవిత సెంటర్ గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో నా,ఖేడ్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసినందుకు జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా విద్యాధికారీ కి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు అలాగే ప్రతి ఒక్క విద్యార్థి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు దివ్యాంగుల కోసం సాదర శిబిరం క్యాంపు కోసం సంగారెడ్డి కి వెళ్ళాల్సి వస్తుందని సాదర శిబిరన్నీ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తదితర మండల ఎంఈఓ లు, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, దారం శంకర్ సెట్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**



సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ సూర్య ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దినపత్రిక జిల్లా ఫోటో జర్నలిస్టు మురళిని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఫోటో జర్నలిస్టులు సమాజానికి అందించే సేవలు ప్రశంసనీయం అని అధికారులు పేర్కొన్నారు. క్షణాలను సజీవంగా నిలుపుతూ చరిత్రకు అద్దం పట్టే విధంగా వారి కృషి ఉంటుందని వారు అభినందించారు.

## రేబర్తి గ్రామ వాస్తవ్యుడు జంగిటి కమలాకర్ కి డాక్టరేట్....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన జంగిటి కమలాకర్ బి ఆర్ ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉస్మానియా యూనివర్సిటీ నుండి మంగళవారం డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ 84వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణ చేతుల మీదుగా జంగిటి కమలాకర్ డాక్టరేట్ అందుకున్నారు. చేంజింగ్ అర్బన్ గవర్నెన్స్ ఇన్ ఇండియా అనే అంశంలో ప్రొఫెసర్ పార్థసారధి పర్యవేక్షణలో తన పరిశోధనలను పూర్తి చేసి గ్రంధాన్ని సమర్పించారు. జంగిటి కమలాకర్ కి డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు స్నేహితులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ రాబోవు రోజులో మరిన్ని అవకాశాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండలం ర్యాలమడుగు గ్రామ పరిధిలోని తండా కీ చెందిన లక్ష్మి బాయి కి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఆత్మ చైర్మన్ భాస్కర్ సెట్ మాజీ సర్పంచ్ లు ఈశ్వరప్ప శంకర్ శివాజి మాజీ ఎంపిటిసిలు రాంచేందర్ అర్జున్ గోపాల్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు



## గణేష్ మండప నిర్వహణతో మీటింగ్ ఏర్పాటు చేసిన రామచంద్రపురం పోలీసులు

**మేజర్ న్యూస్**



రామచంద్రపురం డివిజన్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న బాలాజీ గార్డెన్ లో రామచంద్రపురం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం నిర్వాహకులు మరియు అన్ని విభాగ అధికారులతో సమన్వయ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జగన్నాథ్,జిహెచ్ఎంసి ఎస్ఎస్ కేశవులు,డిఈ కృష్ణవేణి,ఫైర్,ఇతర ఇతర ఉన్నతాధికారులతో కలిసి పాల్గొని గణేష్ మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై,జాగ్రత్తల గురించి వివరించారు మరియు వినాయక నిమజ్జనం కోసం భక్తులు తమ విగ్రహాలను నిమజ్జనానికి తొందరగా నిమజ్జనం చేయాలని సూచించారు.ప్రతి ఒక్క వినాయక మండపం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని వినాయక విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని తొందర్గా నిర్వహించాలని అన్నారు.సౌండ్ సిస్టమ్ కానీ,కరెంటు గురించి కానీ ప్రతి ఒక్కరు డిడి కట్టాలి అని,గణేష్ మండపాల వద్ద ప్రతి ఒక్కరి దగ్గర పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా పర్మిషన్ తప్పనిసరిగా ఉండాలి అని సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు,కార్పొరేటర్ గారు చెప్పారు.

## పి ఆర్ టి యు ,టి ఎస్ ,మహాదర్న కార్యక్రమ గోడపత్రిక ఆవిష్కరణ

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో మహాధర్న కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించినారు .సెప్టెంబర్ ఒకటో తేదీన ఇందిరా పార్కులో మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపినారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపియస్ )రద్దుచేసి, పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్ )అమలు చేయాలని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టిఎస్ ప్రధాన కార్యదర్శి నర్సింలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిద్దేశ్వర్ , స్టీవెన్సన్, మురళీధర్, సుధాకర్, విటల్ ,సాయి కృష్ణ, ,యాదగిరి ,శ్రీరామ్ ,రాములు, సుధాకర్, సంగమేశ్వర్ ,సౌజన్య, మోహన్ రాజ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని జుక్కల్ శివారులోనీ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో గత కొద్ది రోజులుగా విద్యార్థులు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని మంగళవారం హాస్టల్ ను సందర్శించిన నా,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి హాస్టల్లోని విద్యార్థులతో మాట్లాడుతూ అనారోగ్యానికి గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారుఅలాగే పరిశుభ్రతను పాటించాలని కాచి చల్లార్చిన నీళ్లను త్రాగాలని ఇప్పుడు కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ముందుగానే జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే విద్యార్థులతో అన్నారు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందివ్వాలని వైద్యులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొత్తచెరువు నుంచి ప్రవహిస్తున వరద నీటిని కల్వేటును పరిశీలించిన తూప్రాన్ సిఐ రంగాకృష్ణ

**మెదక్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ 12వ వార్డులో గాయత్రి కాలనీలో నుంచి కొత్త చెరువు నుంచి ప్రవహిస్తున్న వరదనీటిని కల్వెట్ల వద్ద పరిశీలించిన తూప్రాన్ సిఐ రంగకృష్ణ , పాటు ఎస్సై శివానందం పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కొత్తచెరువు నుంచి వరద నీటిని గాయత్రి కాలనీ ముంచెత్తడంతో గత ఆదివారం నుంచి భారీ వర్షాలు పడడం వల్ల తూప్రాన్ పెద్ద చెరువు నిండి ప్రవహిస్తుంది కాబట్టి ప్రజలు ఎవరో చూడడానికి వెళ్లేవారు దూరంగా ఉండి చూడాలని సెల్ఫీలు ఫొటోస్ తీసుకోకూడదని వారు పేర్కొన్నారు, గాయత్రి చిల్డ్రన్స్ హాస్పిటల్ పక్కన గల కల్వేటును పరిశీలించారు వీటితోపాటు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు,

# సీపీఎస్ రద్దు మహాధర్నాలో ఉపాధ్యాయులందరు పాల్గొనాలి




**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :** సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద పీఆర్ టీయూ ఉపాధ్యాయ సంఘం తలపెట్టిన మహాధర్నా కార్యక్రమంలో మునిపల్లి మండలం లోని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున స్థానిక మునిపల్లి పాఠశాలలో మహాధర్నా కి సంబంధించిన గోడ పత్రికను మండల విద్యాధికారి భీమ్ సింగ్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఆర్ టీయూ మండల నాయకులు మరియు ఇతర ఉపాధ్యాయుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రతని కాలరాస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరారు. ఈ సీపీఎస్ విధానం వలన గత ఇరవై సంవత్సరాలుగా అనేక మంది ఉపాధ్యాయుల యొక్క కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ముప్పై సంవత్సరాల పాటు ప్రభుత్వానికి సేవలందించి ఉద్యోగులకి పెన్షన్ సౌకర్యం తీసివేసి సీపీఎస్ విధానాన్ని అమలుపరచడం చాలా బాధాకరం అన్నారు.. ప్రస్తుతం రిటైర్ అవుతున్న సీపీఎస్ ఉద్యోగులకు వృద్దాప్య పింఛను కంటే తక్కువ పెన్షన్ వస్తుందని ఉద్యోగుల యొక్క కష్టార్జితాన్ని షేర్ మార్కెట్ పాలుజేసి, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల కి పెన్షన్ వసతి తెసేయడాన్ని ఖండిస్తూ, ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని కోరుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సెప్టెంబర్ 1న పీఆర్ టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా జరిగే మహాధర్నాలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్ టీయూ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వీరయ్య,అశోక్, తుల్జయ్య, చంద్రశేఖర్, యాదయ్య, కరుణాకర్ రెడ్డి, రవి, ప్రకాశం, మనోహర్ రెడ్డి, శైలజ,శరణమ్మ, ఉమారాణి, సౌజన్య అనిల్, సిద్దేశ్వర్, వీరన్న, కిష్టయ్య శ్రీకాంత్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ప్రభుత్వం ఆషాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

## - ఆశా కార్యకర్తలు యూనియన్ జిల్లా కార్యదర్శి బి. ప్రవీణ.

**తొగుట. మేజర్ న్యూస్....**



ప్రభుత్వం ఆషాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో పీహెచ్సీ ముందు ధర్నా చేశారు అనంతరం వైద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు నేటికి జూలై నెల పారితోషికాలు రాకపోవడంతో ఆశా వర్కర్లము అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18 వేలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రూ. 50 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తామనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు పోస్టుల్లో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని అన్నారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్సీ, పిఎన్సీ తదితర టార్గెట్లను వెంటనే రద్దూ చేయాలనీ, గత 3 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఆశాలకు పారితోషికం లేని పనులు చేయించకూడదనీ తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, లేనియెడల రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు డీ. లక్ష్మి, క్రిష్ణ వేణి, సౌందర్య, రూప, జ్యోతి, స్వరూప, నవీన, కే.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న వికలాంగుల వాయిస్ 11వ వార్షికోత్సవం

**సంగారెడ్డి మేజర్ న్యూస్**

వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ, చట్టాలు, సంక్షేమ పథకాలపై వికలాంగులను చైతన్యం పరుస్తున్న వికలాంగుల వాయిస్ మాస పత్రిక 11 వ వార్షికోత్సవం ఈనెల 24 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి మేరీ, పటాన్ చెరు డివిజన్ అధ్యక్షురాలు జయలక్ష్మి, కార్యదర్శి కుమ్మరి నర్సిములు తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2015లో వికలాంగుల వాయిస్ మాస పత్రికను ప్రారంభించినట్లు.గత 11 ఏండ్లుగా వికలాంగులలో సామాజిక, ఆర్థిక,రాజకీయ చైతన్యం తీసుకురావడానికి పత్రిక కృషి చేస్తుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లోనే వికలాంగుల కోసం వెలువడుతున్న ఏకైకమాస పత్రిక అన్నారు. ప్రభుత్వం పథకాలు, చట్టాలు, జీవోలు వికలాంగులకు అందించేందుకు పత్రిక దోహదపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న పోరాటాలే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వికలాంగుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటాలను వికలాంగులకు చేరవేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.పత్రిక వార్షికోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





# పేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట ఫోటో వీడియో గ్రాఫర్ సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ జయచింతన ఆధ్వర్యంలో186 వ ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను విజయ్ ఫోటో స్టూడియో లో మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బిట్ల రాజు పాల్గొని ఫోటోగ్రఫీ అధినేత లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి సభ్యులతో కలిసిజన్మదిన కేకును కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఫోటో వీడియో గ్రాఫర్సఅందరూ ఐక్యతతో ఉండి ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో నూతన టెక్నాలజీ ప్రకారం కెమెరాలను ఉపయోగిస్తూ ఈవెంట్లు చేయాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పథకం ప్రవేశ పెట్టడం సంతోషకరమని అట్టి సంక్షేమ పథకంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు సభ్యునిగా చేరి ప్రతి ఫోటో గాపర్ల కుటుంబానికి భరోసాగా ఉండాలని. ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్ కి కుటుంబా భరోసా పథకం తప్పనిసరి. రానున్న రోజుల్లో రాష్ట్ర సంఘం మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని వాటిని అర్హులైన ఫోటోగ్రాఫర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫోటో వీడియో గ్రాఫర్ లందరికీ ఫోటోగ్రాఫర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఉపాధ్యక్షులు కరుణాకర్. కాషా సంగమేశ్వర్ రుమాండ్ల రాజు . గొల్లపల్లి శ్రీనివాస్. రాఘవేందర్ ,శరత్ ,వీరేశం, అశోక్. మల్లేశం. విజయ్ కుమార్. నరేష్ నాగారం రాము తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొనడం జరిగింది. ఫోటో రైట్ అప్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని అధినేత లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోని అధికారులు.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామం నుండి కూటిగల్ గ్రామానికి వెళ్లే మార్గంలో కూటిగల్ వాగు సమీపంలో బీటీ రోడ్డుపై గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నిత్యం ఈ దారి గుండా వరంగల్ హుస్నాబాద్ ప్రాంతాలకు నిత్యం వాహనదారులు వ్యవసాయ బావుల వద్దకు రైతులు ప్రయాణిస్తుంటారు. తరచుగా కురిసే వర్షాలకు వర్షపు నీటి ప్రవాహం అధికమై రోడ్డుపై నుండి నీరు ప్రవహించే అవకాశం ఉన్నప్పటికీ రోడ్డుపై ఏర్పడిన గుంత వాహనదారులకు రైతులకు కనిపించక ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయి. గతంలో ఈ స్థలంలో ప్రమాదాలు జరిగినప్పటికీ నామమాత్రంగా మరమ్మత్తులు చేపట్టి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకై సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ఇరు గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.